RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 శనివారం21 సెప్టెంబర్2024

Digital Edition

## కూటమి ప్రభుత్వం విఫలం

### తిరుమల లడ్డూ వివాదంపై వైఎస్ జగన్ కామెంట్స్



**మన సాక్షి గొంతుక డెస్క్**

తిరుమల లడ్డూ వివాదంపై ప్రెస్‌మీట్‌లో వైఎస్ జగన్ సంచలన కామెంట్స్,చంద్రబాబు చేసింది మోసమని జగన్ అన్నారు.తిరుమలలో లడ్డూ నెయ్యి కల్తీ అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ సీఎంస్ జగన్ అన్నారు.కూటమి సర్కారు 100 రోజుల పాలనపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. 100 రోజుల్లో సూపర్ సిక్సూ లేదు.. సెవనూ లేదని వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. మహిళలకు రూ.18 వేల చొప్పున ఇస్తామన్నారని, పిల్లలకు రూ.15 వేల చొప్పున ఇస్తామన్నారని, కానీ ఇవ్వలేదని తెలిపారు. చంద్రబాబు చేసింది మోసమని అన్నారు.కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగానూ విఫలమైందని చెప్పారు. చంద్రబాబు నాయుడి పాలనలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని వ్యవస్థలూ తిరోగమనం చెందుతున్నాయని తెలిపారు. మభ్యపెట్టే రాజకీయం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు పెట్టుకున్నారని చెప్పారు. ఏపీలో జరుగుతున్న అరాచక పాలనపై తాము ఢిల్లీలో ధర్నా చేశామని అన్నారు. అదే సమయంలో డైవర్షన్ కోసం మదనపల్లెలో ఫైల్స్ కాలిపోయానని అన్నారని తెలిపారు

## మెగాస్టార్ చిరంజీవికి ఏఎన్నార్ అవార్డు..



**మన సాక్షి గొంతుక డెస్క్**

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా బిగ్ బీ అమితాబ్ బచ్చన్ వస్తారని చెప్పారు.ఏడాది ఏఎన్నార్ అవార్డును మెగాస్టార్ చిరంజీవికి ఇవ్వనున్నట్టు హీరో అక్కినేని నాగార్జున ప్రకటించారు. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వర రావు శత జయంతి సందర్భంగా జరిగిన ఈవెంట్లో నాగార్జున ఈ ప్రకటన చేశారు. వచ్చేనెల 28న చిరంజీవికి ఈ అవార్డును అందించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా బిగ్ బీ అమితాబ్ బచ్చన్ వస్తారని చెప్పారు.అక్కినేని నాగేశ్వర రావు శత జయంతి సందర్భంగా చిరంజీవి స్పందించారు. లెజెండరీ ఏఎన్ఆర్‌ని స్మరించుకుంటున్నానని చెప్పారు. అలనాటి గొప్ప నటులలో అక్కినేని నాగేశ్వరరావు ఒకరని చెప్పారు.నటనా మేధావి, సినీ రంగానికి చెందిన ప్రముఖుడు, ఏఎన్నార్ చిరస్మరణీయమైన ప్రదర్శనలు తెలుగు ప్రేక్షకుల హృదయాలలో, మనస్సుల్లో చిరస్మరణీయంగా ఉంటాయని తెలిపారు. సినిమా రంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని చెప్పారు. 'మెకానిక్ అల్లుడు' సినిమాలో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం, అదృష్టం తనకు దక్కాయని అన్నారు.

## లడ్డూ కల్తీపై సీబీఐ విచారణ జరిపించండి.

**మన సాక్షి గొంతుక డెస్క్**



తిరుమలలో లడ్డూ వ్యవహారం దేశ వ్యాప్తంగా దుమారం రేపుతోంది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో తయారయ్యే ఈ లడ్డూలో జంతువుల కొవ్వు కలిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లడ్డూ కల్తీ వ్యవహారంపై జగన్ సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు.అత్యంత పవిత్రమైన తిరుపతి లడ్డూ లో జంతువుల కొవ్వు వాడటం చిన్న విషయం కాదని అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ వివాదం కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసిందని అన్నారు. ఇంత పెద్ద విషయాన్ని సీఎం చంద్రబాబు ఎలా ఈజీగా తీసుకున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ సీరియస్‌గా తీసుకుందన్నారు. ఇది చిన్న సమస్య కాదని, దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కు షర్మిల లేఖ రాశారు.

## మాజీ మంత్రి విడదల రజినీపై విచారణ




మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో సంచలనం నమోదైంది. స్టోన్ క్రషర్స్ యాజమాన్యాల ఫిర్యాదు మేరకు మాజీ మంత్రి విడదల రజినీపై హెూంమంత్రి అనిత విచారణకు ఆదేశించారు. అప్పటి మంత్రి రజినీ తమ నుంచి డబ్బులు వసూలు చేశారంటూ పల్నాడు జిల్లా స్టోన్ క్రషర్స్ యాజమాన్యం హెూంమంత్రిని కలిసి ఫిర్యాదు చేసింది. అప్పటి విజిలెన్స్ ఎస్పీ జాషువా డబ్బులు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. తమకు న్యాయం చేయా లని కోరగా హెూంమంత్రి విచారణకు ఆదేశించారు

## ఓటుకు నోటు కేసులో

### సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట




**మన సాక్షి గొంతుక డెస్క్**

సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులోకీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుపై సుప్రీంకోర్ట్ ఇవాళ (శుక్రవారం) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మధ్యప్రదేశ్కు బదిలీ చేయబోమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్ ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ బదిలీ పిటిషన్పై విచారణను అత్యున్నత న్యాయస్థానం ఇవాళ ముగించింది. ఓటుకు నోటు కేసును తెలంగాణా నుంచి మధ్యప్రదేశకు బదిలీ చెయ్యాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.విచారణను సీఎం ప్రభావితం చేస్తారన్న అపోహ తప్ప ఆధారాలు లేవని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా ఊహాజనితమైన అంశాలతో పిటిషన్ దాఖలు చేశారని కోర్ట్ వ్యాఖ్యానించింది. విచారణ జరుగుతున్న ఈ దశలో జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ ను పరిగణనలోకి తీసుకోచేయలేమని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇక ఈ కేసు విచారణలో జోక్యం చేసుకోవద్దని రేవంత్కు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. కేసుకు సంబంధించిన వివరాలను రేవంత్ రెడ్డికి రిపోర్ట్ చేయవద్దని ఏసీబీని కూడా కోర్ట్ ఆదేశించింది. సీఎం, హెూంమంత్రికి ఏసీబీ డీజీ రిపోర్టు చేయనక్కర్లేదని పేర్కొంది.సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణకు కూడా నిరాకరించింది. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుంటే పిటిషనర్ మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. ట్రయల్ కోర్టు పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఈ ఆదేశాలతో ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కినట్టయింది.

## ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయలే



**మన సాక్షి గొంతుక డెస్క్**

సెప్టెంబర్ 20 వరకు శ్రీశైలం సొరంగం పనులను పూర్తి చేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.శుక్రవారం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తాసుఖేందర్ రెడ్డి లు ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులనుపరిశీలించారు. టన్నెల్ అవుట్ లెట్ ప్రాంతానికిచేరుకున్న ఆయన ప్రత్యేక ట్రైన్ లో సొరంగం లోపలికివెళ్లి పనులను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టుసమీపంలోనే ఇరిగేషన్, అటవీ, విద్యుత్ అధికారులతోసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగామల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కొద్దిపాటి ఖర్చుతోసంవత్సరం అంతా రూపాయి ఖర్చు లేకుండా సాగునీరుఅందించే ఎస్ఎల్బీ సీ టన్నెల్ పనులను పూర్తిచేయడంలో బీ ఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంవహించిందని ఆరోపించారు.రాష్ట్ర విభజన కంటే ముందే ఎస్ ఎల్ బి సిసొరంగం 31 కిలోమీటర్లు పూర్తి అయిందని మిగిలిన 12 కిలోమీటర్ల సొరంగాన్ని తవ్వి నాలుగు లక్షల ఎకరాలకు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించేందుకు అప్పటి ప్రభుత్వం కేవలం 1000 నుండి 1500 కోట్లు మంజూరు చేస్తే ఈ ప్రాజెక్టు పూర్తయిదని అన్నారు. ప్రజలకు ఎంతో ఉపయోగమైన ఈ ప్రాజెక్టును కేసీఆర్ పూర్తి చేయకుండా మేడిగడ్డ ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలను దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను కేసీఆర్ పూర్తి చేస్తే తెలంగాణలో ఇప్పటికే లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చేదని భట్టి విక్రమార్క అన్నారు.

## సింగరేణి కార్మికులకు సీఎం భారీ బోనస్

**మన సాక్షి గొంతుక డెస్క్**




సింగరేణి బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి భారీ బోనస్ ప్రకటించారు.. ప్రతి కార్మికుడికి లక్షా 90 వేల రూపాయలు బోనస్ ఇస్తున్నామని, అంటే గతేడాది కంటే 20 వేలు అధికంగా అందిస్తున్నామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి భట్టితో కలసి నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కార్మికులకు దసరా బోనస్ను ముందుగానే ప్రకటిస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పోరాట పటిమ అందరికీ స్ఫూర్తి అని, రాష్ట్ర సాధనలో వారిది కీలక పాత్ర అని కొనియాడారు. అలాంటి కార్మికుల గొప్పతనాన్ని తమ ప్రభుత్వం గౌరవిస్తుందని అన్నారు. ఈ ఏడాది ఇచ్చే బోనస్ కోసం ప్రభుత్వం రూ.796 కోట్లను వెచ్చిస్తోందని తెలిపారు. అంతేకాకుండా ఇకపై సింగరేణి లాభాల్లో కార్మికులకు కూడా వాటా ఇస్తామని, కనీసం 33 శాతం లాభాలు వారికి పంచుతామని వెల్లడించారు.

## విద్యార్థి పోరు యాత్ర "విజయవంతం చేయండి"

-సంక్షేమ హాస్టళ్ల పరిరక్షణ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై

-విద్యార్థి పోరుయాత్ర ఎస్ఎస్యు జెండా ఊపి ప్రారంభించిన ఎల్తూరి సాయికుమార్ స్వేరో



**వరంగల్, సెప్టెంబర్ 20 (మన సాక్షి గొంతుక):**
స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ హాస్టళు మరియు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అనేకమైనటువంటి సమస్యలు నెలకొన్న సందర్భంగా శుక్రవారం స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి పోరుయాత్ర అనే పేరిట హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లు గురుకుల పాఠశాలలు ప్రతీ ఒక్కటి తిరిగి ఆ హాస్టల్లో ఉన్న విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలి అనే ఒక సంకల్పంతో యాత్రను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. సంక్షేమ హాస్టల్ల లో మరియు సాంఘిక సంక్షేమ హాస్టల్ల లో విద్యార్థులకు నాణ్యమైన భోజనము మరియు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆ ఒక్క సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేలా ఈ యాత్రను సెప్టెంబర్ 20నుంచి 30 వ తేదీ వరకు కొనసాగించడం జరుగుతోందని అన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క విద్యార్థి పోరు యాత్రను విజయవంతం చేయగలరని హనుమకొండ జిల్లా కమిటీ తరఫున కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి శ్రావణ్, చెట్టుపల్లి శివకుమార్, రవి, సిద్దు, అన్వేష్, నరేష్, సాయి, బాబు, మహేష్, తరుణ్, మనోహర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఎన్నిక

ముఖ్య అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం




సెప్టెంబర్ 20 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల పరిధి తిమ్మాపురం లో మండల కార్యదర్శి వేముల బిక్షం ముఖ్య అతిథిగా హాజరై రెండోసారి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తుమ్మల సత్యనారాయణ రెడ్డికి అభినందనలు తెలిపి,ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రాజకీయాల గురించి క్లుప్తంగా వివరిస్తూ కమ్యూనిస్టుల యొక్క గొప్పతనం విశిష్టత వారు చేసిన త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని ప్రస్తుత రాజకీయాలపై అవగాహన కల్పించడం జరిగింది,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని వేముల బిక్షం అన్నారు,భవిష్యత్తులో పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం కోసం తమ వంతు బాధ్యతగా రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి గెలిపించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామ శాఖ ఆరవ మహాసభలు నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రచ్చ గోవర్ధన్,నోములనర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు,

## పోషణ్ మా కార్యక్రమం పై అవగాహన.

మన సాక్షి గొంతుక ప్రతినిధి
బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని మోడల్ స్కూల్ లో పోషణ్ మా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ సి డి పి ఓ సత్యవతి హాజరై మాట్లాడుతూ, చదువుకునే విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన నిర్వహించారు, విద్యార్థులు కచ్చితంగా పౌష్టికాహారం ప్రోటీన్స్ , హైజిన్, క్షుణ్ణంగా వివరించారు ముఖ్యంగా బాలికలు కార్బోహైడ్రైస్ ప్రోటీన్స్ విటమిన్స్ మినరల్స్ ఉన్న సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు ప్రొటెక్షన్ కోసం హెల్ప్ లైన్ 1098,181, వివరించారు విద్యార్థులు బాలికలు ధైర్యంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ భారతి, అంగన్వాడీ టీచర్స్, కవిత, వనజ, జ్యోతి ,లక్ష్మి ,భాగ్య, మోడల్, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి లో మహిళ మృతి

మన సాక్షి గొంతుక, ప్రతినిధి/మల్యాల



మల్యాల మండల కేంద్రానికి చెందిన వివాహిత వంగల మహిత 38 (సం) అనారోగ్యంతో బాధపడటంతో కుటుంబ సభ్యులు జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఈ క్రమంలో ఆమెకు శాస్త్ర చికిత్స అవసరం అవగా గురువారం చేసేందుకు ఆపరేషన్ థియేటర్ కి తీసుకెళ్లగా కొద్దిసేపటికి హార్ట్ ఎటాక్ వచ్చి మృతి చెందినట్టు డాక్టర్లు తెలిపారు. మహిత మృతికి కారణం మత్తు వికటించడం వలన చనిపోయినట్లు బంధువులు ఆసుపత్రి ముందు ఆందోళన చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకొని బంధువులతొ మాట్లాడి న్యాయం చేస్తామని అన్నారు దీంతో బంధువులు ఆందోళన విరమించారు.

## విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

తాటిపల్లి, రాంపూర్, పోతారం సబ్ స్టేషన్ల లో మరమ్మత్తులు

మన సాక్షి గొంతుక,/మల్యాల ప్రతినిధి

మల్యాల మండల విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా శనివారం రోజున 33/11 కేవీ మరమ్మత్తుల పనులు జరుగుతున్నందున తాటిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని తాటిపల్లి, లంబడిపల్లి గ్రామాలలో, రాంపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని రాంపూర్, ఒడ్డెర కాలనీ, ఓబులపూర్, పోతారం సబ్ స్టేషన్ పరిధిలోని పోతారం, రాజారాం గ్రామాలలో మధ్యాహ్నం 3:00 నుండి 5:00 వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడును, కావున వినియోగదారులు మరియు రైతులు సహకరించగలని విద్యుత్ అధికారులు కోరారు

## పెద్దతుప్రా గ్రామంలో వినాయక లడ్డు 3,20,000 రూపాయలకు-

వేలం పాటలో లడ్డును సొంతం చేసుకున్న దిద్యాల యాదగిరి
ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీపీ విద్యాల జయమ్మ శ్రీనివాస్,లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ ఎండి రామరాజ్





మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా గ్రామంలో గల వినాయక విగ్రహ నిమజ్జనం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో బాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వినాయక ప్రసాదమైన లడ్డూను వేలం వేశారు. ఈ వేలం పాటలో దిద్యాల యాదగిరి, 320000 రూపాయలకు లడ్డూ కైవసం చేసుకున్నారు. గ్రామంలో వేలం పాటలో లడ్డు తనకు లభించడం సంతోషంగా ఉందని , ఆ భగవంతుని దయ అందరిపై ఉంటుందనీ ఆకాంక్షించారు.వినాయక మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు.విద్యాల శ్రీనివాస్, మాట్లాడుతూ..నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారన్నారు. గణేశుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న లిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామ్రాజ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విగ్నేశ్వరుని అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మన సాక్షి గొంతుక
ప్రతినిధి/ కథలాపూర్




జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మెట్పల్లి ఆర్టీవో తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల తాహసిల్దార్ కార్యాలయం సంబంధించి అధికారులు కచ్చితంగా నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం ధరణి సమస్యలపై వచ్చిన దరఖాస్తు పరిశీలించారు. వెంటనే పరిష్కారం మార్గం చూపాలని అన్నారు.అధికారులు అందరూ సమయపాలన పాటించి సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు కార్యాలయం ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూడాలని సూచించారు వినోద్ మండల ఎంపీడీవో శంకర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సైనిక్ స్కూల్ గురుకులాలు "ఏర్పాటు చేయాలి"



వరంగల్, సెప్టెంబర్ 20 (మన సాక్షి గొంతుక):
ఎంపీ పోరిక బలరాం నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ స్వేరోస్ ఇంటర్నేషనల్ మరియు హనుమకొండ మాజీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యే నవోదయ, సైనిక్ స్కూల్ లను ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేయాలని పార్లమెంట్ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి నవోదయ ,సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని అందులో చదువుతున్న విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచి అర్హులైన విద్యార్థులను ఆదుకునే విధంగా పార్లమెంటులో చర్చించి విద్యార్థులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలు మరియు గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారనీ అదేవిధంగా అన్ని గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచి విద్యార్థులను ఆదుకోవాల్సిందిగా ఎంపీని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొగ్గేల వినయ్, సునీల్ నాయక్, వెంకట్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదిగే నాయకుడిని చూసి విమర్శలు:

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందిరా.

**వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్. ఇందిరా..**



**మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 20**

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పై బిజెపి నేతలు చేస్తున్న వివస్పద వ్యాఖ్యలను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్గన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిరా గారు తీవ్రంగా మండిపడ్డారు. రాహుల్ గాంధీ పై వివస్పద వ్యాఖ్యలు చేసిన బిజెపి నేతలు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎదుగుతున్న యువ నాయకుడి పై బిజెపి శ్రేణులు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితిలో దేశ ప్రజలు లేరని అన్నారు. బీజేపీ నేతలు ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్న మోదీ, అమిత్ షా లు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా వారి డైరెక్షన్లోనే జరుగుతుందని అన్నారు. ఈ దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, వారి ద్వేషపూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దేశానికి స్వతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ. అన్ని కులాలను మతాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ. ప్రజల హక్కుల కోసం పోరాటం చేసింది కాంగ్రెస్ పార్టీ. అన్ని మతాలకు కులాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ గురించి నీచంగా బిజెపి మాట్లాడుతుందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ పేరు ఉచ్చరించే హక్కు బిజెపికి లేదని... బిజెపి అంటే మతతత్వ పార్టీ అని మండిపడ్డారు. మతతిచ్చు పార్టీ బిజెపి తీవ్రవాదుల పార్టీ మతాల మధ్య చిచ్చు పెట్టాలని ఆలోచనలతో రాహుల్ గాంధీ పై అసత్య ప్రచారాలను నెలకొల్పుతోందని మండిపడ్డారు. బిజెపి నేతలు వెంటనే రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# జష్నే-మిలాద్-ఊన్-నబీ ఐక్యత సందేశ ఊరేగింపు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లా మిలాద్ సోషల్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో జష్నే-మిలాద్-ఉన్-నబీ పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు,యువకులు రంగురంగుల దుస్తులు ధరించి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా సౌభ్రాతృత్వ సందేశాన్ని తెలియజేస్తూ శుక్రవారం ప్రార్థనల అనంతరం రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్,చౌక్ వరకు ఊరేగింపు నిర్వహించారు. రంగురంగుల దుస్తులు ధరించి,పెద్దలు మరియు యువకులు,ముఖ్యంగా చిన్న పిల్లలు తమ చేతుల్లో ఇస్లామిక్ జెండాలను పట్టుకుని ఊరేగింపుకు మరింత అందాన్ని తెచ్చారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం ముస్లిం పెద్దలు, యువకులు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# బిజేపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి**



**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**

బిజేపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో జనగామ రూరల్ పార్టీ అధ్వర్యంలో జిల్లా పార్టీ ఆదేశాల మేరకు వడ్లకొండ గ్రామంలోని ఎస్.ఆర్ గార్డెన్స్ లో మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ప్రతి బూత్ లో 200 పార్టీ సభ్యత్వాలు చేసి బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త మరింత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్ గౌడ్,జిల్లా కార్యదర్శి సరికొండ భాస్కర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు నామాల మహేందర్,మారపాక అనిల్,బండ శ్రీనివాస్,మండల సభ్యత్వ నమోదు ప్రముఖ్ ఈర్ల నవీన్,మండల ఉపాధ్యక్షులు నిమ్మల మధు,వజ్జ రవి,జిల్లా యువమోర్చ అధ్యక్షులు జెఆర్.వి.ఎన్ రెడ్డి,జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షులు బానోత్ రాంకోటి, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దడిగే రవి,మండల కార్యదర్శులు కేశవపట్నం కిరణ్,మాలోత్ రాజు,బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లబోయిన రాజేష్,మేకల నటరాజ్,మండల గిరిజన మోర్చ అధ్యక్షులు కొర్ర రాజు మండల దళిత మోర్చ అధ్యక్షులు చందు,బూత్ అధ్యక్షులు సిద్దులు,వెంకటేష్,మల్లికార్జున్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న జనగామలో నటినటుల ఎంపిక



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

నటనపై కలిగి ఉన్న ఆసక్తి నటినటులను ఈనెల 22న జనగామలో ఎంపిక చేస్తామని కల్చరల్ క్రియేటివ్ ఛానెల్ జనగామ (సిసిసి జనగామ) ముఖ్య కార్యనిర్వాహకులు జి.కృష్ణ తెలిపారు. శుక్రవారం జనగామలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. సిసిసి జనగామ అధ్వర్యంలో రూపొందించే షాట్ ఫిలింలో నటించడానికి అవకాశం కల్పిస్తామని అన్నారు. నటించాలనే బలమైన కోరిక కలిగి ఉన్నవారికి,యూట్యూబ్ షాట్ ఫిలింలో యాక్ట్ చేయాలనే ఆశతో ఉన్నవారికి అవకాశం ఇస్తామని అన్నారు. కథలు రాసే కవి,కవయిత్రులకు కూడా ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. జనగామ జిల్లాలో ఉన్న నటీనటులు,కవి,కవయితత్రులను ప్రోత్సాహించానికి లోకల్ టాలెంట్ ను వెలికితీయడానికి చేస్తున్న ప్రయత్నమని అన్నారు. ఆదివారం మద్యాహ్నం 2 గంటలకు జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ వద్దగల బ్రిడ్జ్ కింద ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయంలో ఎంపికలు చేస్తామని,మరిన్ని వివరాలకోసం అయిలా సోమనర్సింహచారి ౦91 98484 80442,లగిశెట్టి ప్రభాకర్ ౦91 94417 00316,పెట్లోజు సోమేశ్వరాచారి ౦919948989778 ఈ నంబర్లలో సంప్రదించవచ్చునని జి.కృష్ణ తెలిపారు.

# బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు

# హరీష్ కుమారుని అన్నప్రాసన




**మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం: సెప్టెంబర్ 20**

మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు వడగం హరీష్-రేణుక ల కుమారుడి యొక్క అన్న ప్రాసన కార్యక్రమం ను మండలంలోని మాణిక్యాపురం అంగన్వాడి స్కూల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వడగం మంజుల మరియు ఆశ వర్కర్ మమత అంగన్వాడి ఆయమ్మ మరి కుక్కల లక్ష్మి మరియు చిన్నపిల్లలు,వారి యొక్క తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మరియు రేణుక అన్న ప్రసన్న సందర్భంగా చిన్న పిల్లలకి మరియు అక్కడికి వచ్చిన పిల్లల యొక్క తల్లులకి ఫ్రూట్స్ మరియు బిస్కెట్ ప్యాకెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమం అంగన్వాడిలో చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని హరీష్ మాట్లాడడం జరిగింది. దీనికి సహకరించిన అంగన్వాడీ టీచర్ కి మరియు అక్కడ వచ్చిన తల్లులకి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# జనగామ కు చెందిన ప్రముఖ

# వ్యాపారి పబ్బ పుల్లయ్య మృతి

**సేవా నిరతుడి నేత్ర దానం,పుల్లయ్య మృతి పట్ల పలువురి సంతాపం**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

సుమారు ఆరు దశాబ్దాలుగా ఐరన్ వ్యాపారంలో ప్రముఖంగా రాణించిన పబ్బ పుల్లయ్య ఐరన్ మర్చంట్ ప్రొప్రైటర్ పబ్బ పుల్లయ్య (92) శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొన్ని నెలలుగా వృద్ధాప్య అస్వస్థతతో ఉన్న పుల్లయ్య శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఒకనాటి జనగామ తాలూకా కేంద్రంలోని వ్యాపార కుటుంబాలలో డిగ్రీ పట్టా పొందిన తొలి యువకుడు పబ్బా పుల్లయ్య. ఆయన భార్య మూడు సంవత్సరాల క్రితమే మృతి చెందింది. దివంగత వ్యాపారవేత్త కు ఐదుగురు కుమారులు ఒక కూతురు ఉన్నారు. అందరూ తండ్రి మార్గంలో వాణిజ్య రంగంలో రాణించారు. పెద్ద కుమారుడు చనిపోగా ఆయన కుమారుడు పబ్బ విజయ్,చంద్రశేఖర్,నాగేశ్వర్ రావు జనగామలో ఉండగా సాగర్, శ్రీనివాస్ హైదారాబాద్ లో స్థిరపడ్డారు. జనగామలో జరిగిన సామాజిక,ఆధ్యాత్మిక,సేవా రంగాలకు ఎవరు సారథ్యం వహించినా తన వంతు సహకారాన్ని అందించి ప్రోత్సహించిన దాత మరణానంతరం కూడా తన నేత్రాలను లయన్స్ నేత్ర దానం విభాగం చైర్మన్ గంగిషెట్టి ప్రమోద్ కుమార్ ప్రేరణతో దానం చేసి ఇరువురికి కంటి చూపు కలిగించుటకు దోహదపడ్డ సేవా నిరతుడు పబ్బ పుల్లయ్య మృతి పట్ల పట్టనంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు వారి గృహం సందర్శించి నివాళులర్పించారు. పితృ వియోగానికి గురైన ఐరన్ అండ్ పెయింట్స్ అసోషియేషన్ నాయకుడు,లయన్స్ క్లబ్స్ జిల్లా అదనపు కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ ఆయన సోదరులకు ఓదార్పు పలుకుతు పుర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఓదార్పు పలికిన ప్రముఖులలో పూర్వ జిల్లా గవర్నర్లు డా.డి.లవకుమార్ రెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ కన్న పరశురాములు,కాసం అంజయ్య, ఉదయమే పరీక్ష చేసి మృతి వార్త ప్రకటించిన కల్నల్ డా.మాచర్ల బిక్షపతి,ఛాంబర్ అధ్యక్షుడు పోకల లింగయ్య,పజ్జూరి గోపయ్య, జయహరి,లక్ష్మి నర్సయ్య,వై. సంజీవరెడ్డి,బజాజ్ కుటుంబ సభ్యులు,నాగబండి సుదర్శనం, రవీందర్,అల్లాడి ప్రభాకర్,జైన రమేశ్ ఐత శ్రీనివాస్ తదితరులున్నారు.

# చట్టం మాత్రమే కాదు ప్రతీ పౌరుడి హక్కు

**సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి**



**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్/హైదరాబాద్:**

ప్రజలే యజమానులుగా ప్రజలకు జవాబుదారీ తనంగా వహించాలి అని ప్రజాధికారులకు గుర్తు చేస్తూ ప్రతీ సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఏర్పాటయి చట్ట సభల్లో ఆమోదం పొందిన చట్టమే సమాచార హక్కు చట్టం అని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి అన్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అనేది అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించే చట్టం మాత్రమే కాదు ప్రశ్నించే ప్రతి పౌరుని హక్కు ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరగడానికి మరియు పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యానికి వారికీ శిక్షలు,జరిమానాలను విధించే విదంగా పొందుపరచడం జరిగింది. అంతేకాకుండా ఈ చట్టానికి అనుబంధంగా కొన్ని చట్టాలు సెక్షన్లు అమలయ్యే విధంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి. వీటన్నింటిని మా యొక్క సంస్థ ద్వారా ప్రజలకు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా ఆలోచింపజేసే విధంగా ప్రశ్నించే విధంగా ఇది మా హక్కు అని గ్రహించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు.

డైమండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెంబర్తి గ్రామానికి చెందిన ప్రముఖ పురోహితులు శనగల నాగరాజు శర్మ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. డైమండ్స్ యూత్ ఆధ్వర్యలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రతి రోజు పూజలతో సేవలు అందించిన సందర్బంగా నిమజ్జనం సందర్బంగా పురోహితుడు నాగరాజు శర్మ కు చిరు సత్కారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.



**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**

# భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అందించాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు అని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు మెమోరాండం అందించారు.అనంతరం భవనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు మాట్లాడుతూ తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద,సహజ మరణం,శాశ్వత,పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్ళించకుండా కార్మికుల సంక్షేమ కోసమే ఖర్చు చేయాలన్నారు.ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని అని అన్నారు.భవన నిర్మాణ కార్మికులంతా వెల్ఫేర్ బోర్డు రక్షణ కోసం ఐక్యంగా సంఘాలను జండాలను పక్కకు పెట్టి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు.గత రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన లక్ష మోటార్ సైకిల్స్ ను కార్మికులకు అందించాలన్నారు.ప్రమాద బీమా 10 లక్షలకు,సహజ మరణాన్ని ఐదు లక్షలకు, దహన సంస్కరాలకు,పెళ్ళికానుకలకు మొత్తాన్ని పెంచాలని,భవనిర్మాణ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు శివ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు చిట్యాల సోమన్న,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్,తాండ్ర ఆనందం,జిల్లా కమిటీ సభ్యులు గంగరబోయిన మల్లేష్,రాజ్,పాము కృష్ణమూర్తి,మేడ నరసింహులు రాములు,యాదగిరి,కృష్ణ,సుధాకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ ను 42 శాతానికి పెంచాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో,రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పిలుపుమేరకు,బీసీ సంక్షేమ సంఘం మరియు బీసీ యువజన విభాగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లాలో బీసీ డిక్లరేషన్ శిలా శాసనాలు అనే పేరు ప్రకటించినట్లు,తక్షణమే సమగ్ర కుల గణన చేసి స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ ను 42 శాతానికి పెంచాలని,పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం%ఃడ%యువజన విభాగం జనగామ జిల్లా ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తూ కలెక్టర్ ఏఒ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చిర్రా వీరస్వామి,జనగాం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పండుగ హరీష్,ఉపాధ్యక్షులు నిమ్మల కుమార్,జనగాం జిల్లా బీసీ నాయకులు గుర్రాల సురేష్ ముదిరాజ్,మారబోయిన శ్రీనివాస్ యాదవ్,భాస్కర్,సిహెచ్ నాగేష్, శ్రీకాంత్,సాంబరాజు యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం.

**జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి..**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తమ్మడపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, బాదం శీను తండ్రి బాదం లక్ష్మయ్య , మరియు కుడుదుల ఆశీర్వాదం తండ్రి బసవయ్య మరణించిన విషయం తెలుసుకొని ఇరు కుటుంబాలను పరామర్శించి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందించారు, అనంతరం మాట్లాడుతూ వారి కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంసాని సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి పేల్చివేత ఘటనలో నలుగురు నిందితుల అరెస్టు

**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 20.(చెన్నూర్)**



చెన్నూరులోని శనిగకుంట మత్తడిని బాంబులు అమర్చి పేల్చివేసిన ఘటన గత నాలుగు రోజులుగా దుమారం లేపుతుండగా, శుక్రవారం రోజున పోలీసులు మత్తడి కేసును సుఖాంతం చేశారు. మత్తడి పేల్చివేత ఘటనలో చెన్నూరు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు కౌన్సిలర్ భర్త పెండ్యాల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు భీం మధూకర్, రాసమల్ల శ్రీనివాస్ తో పాటు మంచిర్యాల పట్టణానికి చెందిన గోగుల దానయ్యలను నిందితులుగా గుర్తించి, చెన్నూరు విలేఖరుల. మంచిర్యాల డీసీపీ ఎగ్గిడి భాస్కర్ ఆధ్వర్యంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు సిఐ రవీందర్ తో కలిసి చెన్నూరు పోలీస్ స్టేషన్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. వర్షాకాల నేపథ్యంలో జనావాస ప్రాంతాల్లోకి చెరువు నీరు చేరుతుందనే నెపంతో మత్తడిని డిటోనేటర్లు పెట్టి పేల్చేశారని, వారి నుండి పేల్చివేతకు వినియోగించిన ఓ ట్రాక్టరు, నాలుగు డిటోనేటర్లు, ద్విచక్ర వాహనంతో పాటు రెండు సెల్ ఫోన్లు, వైర్లు జప్తు చేశామని, మత్తడి పేల్చివేత ఘటనలో రియల్ దందానే కారణం అంటూ స్థానికంగా తీవ్ర చర్చనీయం అవుతున్న నేపథ్యంలో

# జనగామ డిజిటల్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ (డీఎంజేఏ) నూతన కమిటీ ఎన్నిక

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



డిజిటల్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ (డీఎంజేఏ) జనగామ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్? ఉప్పలంచి నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం పట్టణంలో నిర్వహించిన డిజిటల్ మీడియా జర్నలిస్టుల సంఘ సమావేశంలో నరేందర్తో పాటు 12 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా పాలమాకుల జితేందర్,ఉపాధ్యక్షులుగా బత్తిని అశోక్?,దీకొండ హరీశ్,కోశాధికారిగా గుడికందుల కృష్ణ,సహాయ కార్యదర్శులుగా



జేరిపోతుల ఉపేందర్?,కార్యవర్గ సభ్యులుగా చిటుకుల అంజయ్య,గుండా రాజు, ప్యాట రాజు,గండి ప్రవీణ్కుమార్?, చెల్లోజు నవీన్చారి,ఎక్కలదేవి ఓంకార్?,ఎండీ అఫ్రోజ్? ఎన్నికయ్యారు.ఇక అసోసియేషన్కు గౌరవ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్టులు మాదంశెట్టి శివకుమార్, కొండా శ్రీనివాస్, శీల కిరణ్కుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం మీడియా రంగంలో డిజిటల్ మీడియా వేగంగా ప్రజల్లోకి చేరువైతుందని,ఏ చిన్న సంఘటన,సమాచారం అయినా డిజిటల్ మీడియాతో క్షణాల్లో ప్రజలకు చేరుతోందన్నారు.డిజిటల్ యుగంలో ప్రధాన పత్రికలతో పాటు,ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు కూడా డిజిటల్ వైపు అడుగులు వేస్తున్నాయన్నారు.రాష్ట్రంలోని దాదాపు అన్ని మీడియా సంస్థలు డిజిటల్ వైపు వచ్చాయన్నారు.ప్రభుత్వాలు డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఇక అసోసియేషన్ సభ్యులు తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని నరేందర్ పేర్కొన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పలువురు డిజిటల్ మీడియా జర్నలిస్టులు బి.విష్ణు,బక్క రవి,బి.సంపత్, ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్పూర్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం:

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 20**



కేటీఆర్తో హైదరాబాదులో సమావేశమైన మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యత్వరలోనే స్టేషన్ ఘన్పూర్లో పార్టీ శ్రేణులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామన్న కేటీఆర్ రానున్న ఉప ఎన్నికల్లో కడియం శ్రీహరికి బుద్ధి చెప్పడం ఖాయమన్న కేటీఆర్పార్టీలో మరింత ఉత్సాహం నింపేలా సంస్థగతంగా మరింత బలంగా తీర్చిదిద్దేలా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపిన కేటీఆర్

# ఐ, ఎం, ఏ జగిత్యాల నగర శాఖ అధ్యక్షుడిగా డాక్టర్ గూడూరి హేమంత్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జగిత్యాల**



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల నగరశాఖ అధ్యక్షుడిగా డాక్టర్ గూడూరి హేమంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీ వంగ ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి డాక్టర్ నాగరాజు ప్రకటించారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి కోశాధికారిగా డాక్టర్ కోటగిరి సుదీర్ కూమార్ మహిళా ప్రతినిధిగా వోద్నాల రజిత ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి ఈ సందర్భంగా తెలిపారు . ఎన్నికైన డాక్టర్లను పట్టణంలోని డాక్టర్లు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతులను పెంచాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి,/ జగిత్యాల**




ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసూతులను పెంచాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ వైద్యాధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వైద్య అధికారులకు సీజనల్ వ్యాధులు హెల్త్ ఇండికేటర్స్ పైన సమస్య సమావేశం నిర్వహించారు. జిల్లాలో జరిగే ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా హైపర్ టెన్షన్ డయాబెటిస్ వ్యాధులు పర్సంటేజ్ ప్రకారం రికార్డు చేయవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు ప్రోత్సహించిన సూచించారు. మత శిశు సంరక్షణ కేంద్రం అందుబాటులో ఉంది అందులో నైపుణ్యం కలిగిన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారు గర్భవతులు నమోదు చేసినప్పటి నుండే నార్మల్ డెలివరీ ప్రభుత్వం ఆస్పత్రిలో కానుపు అయ్యేలా అవగాహన కల్పించాలని సూచించారు. హెూం బోర్డు ఆవిష్కరించారు ఎవరైనా మానసిక సమస్యలతో బాధపడినట్లైతే 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి తమ సమస్యలను విన్నవించినట్లయితే వారు తగిన సూచనలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం కింద భారతదేశ మొదటి సేవలు అందుబాటులో తెచ్చారని తెలిపారు విద్యార్థులు పరీక్షల వర్ధిని వల్ల డిప్రెషన్ కి లోనైనా మద్యపానానికి మత్తు పాదాలకు బానిసైనా వారు ఎవరైనా ఈ టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి వారి సమస్యలను వివరించండి జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్న మానసిక చికిత్స కేంద్రం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య శాఖ అధికారి డాక్టర్ సంయోద్దీన్ ఆరోగ్య అధికారి డాక్టర్ అండ్ శ్రీనివాస్ ప్రోగ్రాం అధికారి ఎన్సివి డాక్టర్ అర్చన ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ హెచ్ ఎన్ డాక్టర్ జైపాల్ రెడ్డి జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.